ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శనివారం 28 సెప్టెంబరు 2024 | 5



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

## ఛత్తీస్‌గఢ్ స్ఫూర్తితో ముందుకుసాగాలి

**చిన్నతరహా పరిశ్రమల పార్కు ఏర్పాటుకు సమగ్ర సర్వే: కలెక్టర్ మహేష్‌కుమార్**

అమలాపురం, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ చిన్నతరహా పరిశ్రమల పార్కును ఏర్పాటు చేసేందుకు సమగ్రసర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానంగా కొబ్బరి, ఉద్యాన, క్వాయర్, మత్స్య, రొయ్యల ఉత్పత్తులపై దృష్టిసారించి సమగ్ర అధ్యయనం చేయాలన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధిశాఖ, వ్యవసాయం, ఉద్యానశాఖల అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో రూరల్ ఇండస్ట్రియల్ పార్కులు విజయవంతంగా ముందుకు సాగుతున్న తీరును వివరించారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. జిల్లా సమ్మిళిత అభివృద్ధికి విలువైన సూచనలు అందించాలన్నారు. పారిశ్రామిక పార్కులు ఏర్పాటుకు సంబంధించిన మార్గాలను అన్వేషించి చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలన్నారు. ముడి సరుకుల లభ్యత, విలువ ఆధారిత వస్తువుల తయారీ, ఉత్పత్తులు, మార్కెటింగ్ సదుపాయం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ యువత, మహిళలకు అర్థవంతమైన ఉపాధిని సృష్టించాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా అమలుచేయడానికి అనువైన మూడు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు అధ్యయనంలో భాగంగా అల్లూరు సీతారామరాజు మన్యం జిల్లా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, చిత్తూరు జిల్లాలను ఎంపికచేయడంతో జిల్లాలో అధ్యయనాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులోభాగంగా గ్రామీణ పరిశ్రమల పార్కుల నిర్వహణకోసం రాయితీలను అందిస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సి ఉంద న్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, డీఆర్డీఏ పీడీ డాక్టర్ వి.శివశంకరప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ కేశవవర్మ, జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు, పరిశ్రమలశాఖ ఏడీ శివరామ్‌ప్రసాద్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సాగునీటి సంఘాలకు పునర్జీవం!



కోనసీమలో సాగునీరు అందించే ఆత్రేయపురం లాకులు.. (పక్కన) ఇసుకపూడి పంటకాలువలో పేరుకుపోయిన తూడు, చెత్తాచెదారం

- సంఘాల ఎన్నికలకు తాజాగా కసరత్తు
- తొమ్మిదేళ్ల తరువాత ఎన్నికల నిర్వహణ
- ఓటర్ల జాబితా తయారీలో రెవెన్యూ అధికారులు
- కోనసీమ పరిధిలో 56 నీటి సంఘాలు, 9 డిస్ట్రిబ్యూటరీ, 1 ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలు
- 16 మండలాల పరిధిలో 2.01 లక్షల ఎకరాల్లో సాగు
- కూటమి ఆమోదంతో హర్షం వ్యక్తంచేస్తున్న రైతులు

**సాగులో రైతులకు ప్రధాన అడ్డంకి సాగునీటిపారుదలలో తలెత్తే ఇబ్బందులు. ప్రధాన కాల్వలకు సంబంధించి ప్రభుత్వపరంగా ఎలాగూ టెండర్లు పిలిచి భారీఎత్తున మరమ్మతులు చేపట్టడం చేస్తుంటారు. కానీ సమీపంలో ఉన్న మీడియం, మైనర్ కాల్వలు, డ్రెయిన్ల విషయంలో నిత్యం అనేక సమస్యలు తలెత్తుతుంటాయి. ప్రధానంగా ఆయా కాల్వల్లో తరచు పేరుకుపోయే గుర్రపుడెక్క పెద్ద తలనొప్పి. ఏటా పూడిక తీయకపోతే పంట బోదెల్లో నీరుపారదు. ఈ సీజన్‌లో నీటికి ఇబ్బందిలేదని అధికారులు చెబుతుంటారు. కానీ ఈ చిన్న కాల్వల దగ్గరే పెద్ద సమస్య మొదలై, సాగునీందక రైతులు అష్టకష్టాలు పడతారు. ఈ సమస్యలను గుర్తించే చంద్రబాబు హయాంలో సాగునీటి సంఘాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారు. కానీ తొమ్మిదేళ్ల నుంచి వీటికి ఎన్నికలు జరగలేదు. ప్రధానంగా గత అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. దాంతో రైతుల సమస్యలను వారే పరిష్కరించుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సాగునీటి సంఘాలకు మళ్లీ జవసత్వాలు కల్పించే విధంగా వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం రైతులకు ఆనందాన్ని ఇస్తోంది.**

(అంబాజీపేట)

వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన సాగునీటి సంఘాలకు కూటమి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. నీటిపారుదల వ్యవస్థలో కీలకమైన ఈ సంఘాల ఎన్నికల నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఈ ప్రక్రియను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వేగవంతం చేస్తున్నారు. కోనసీమ జిల్లా పరిధిలోని 16 మండలాలకు సంబంధించి 56 నీటిసంఘాలు ఉండగా 9 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఒక ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే ఓటర్ల జాబితా తయారీలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. తొమిదేళ్ల తర్వాత ఈ ఎన్నికలను కూటమి ప్రభుత్వం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. పంటకాలువల అభివృద్ధి, నీటిసరఫరా తీరుతెన్నులను పర్యవేక్షించడంతోపాటు ఆయకట్టు పరిధిలో ఏ సమస్య వచ్చినా సాగునీటి సంఘాలే బాధ్యతయుతంగా వ్యవహరించేవి. 2015లో అప్పటి టీడీపీ హయాంలో ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. నీరుచెట్టు, ఇతర నిధులతో సాగునీటి వనరులను అభివృద్ధి చేసుకున్నారు. వారి పదవీకాలం పూర్తైన తర్వాత వైసీపీ ప్రభుత్వం మళ్లీ ఎన్నికలు నిర్వహించలేదు.. దీంతో సాగునీటి వనరుల నిర్వహణ గాడి తప్పింది. పంట కాలువన్నీ పూడికలు, చెత్తాచెదారం, తుప్పలతో నిండిపోయి దయనీయంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత నీటి సంఘాల ప్రాధాన్యతను గుర్తించింది. గతంలో మాదిరిగా గ్రామాల్లో సాగునీటి ఎన్నికలు జరిగే విధంగా వెంటనే చర్యలు చేపడుతోంది.

### తొమిదేళ్ల తర్వాత ఎన్నికలు..

వైసీపీ ప్రభుత్వంలో రైతులు సాగునీటికి కోసం పడిన కష్టాలు వర్ణనాతీతం. సాగునీటికోసం రోడ్డెక్కిన ఆయా పంటపొలాలకు సాగునీరు అందించడంలో గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారు. అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో ఈ సాగునీటిసంఘాల చైర్మన్ల ద్వారా కాలువలను శుభ్రంచేయడం, ఆక్రమణలకు గురికాకుండా చూడడం, శివారు భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవడం, కోతకుగురైన గట్లను పటిష్టం చేయడం, షట్టర్లు లీకులు కాకుండా చూడడం, రైతుల ఇతర సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేసేవారు. కొన్ని సందర్భాల్లో రైతులే శ్రమదానం చేసుకునేలా ఆయా పరిధిలోని కమిటీ చైర్మన్లు సన్నద్ధం చేసేవారు. వైసీపీ ప్రభుత్వం సాగునీటి ఎన్నికలు నిర్వహించకపోవడంతో పంటబోదెల ఆక్రమణలు, రైతులకు నీరు అందకపోవడం జరిగేవి. అలాగే లస్కర్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే వీటిని గుర్తించిన కూటమి ప్రభుత్వం తొమ్మిదేళ్ల తర్వాత ఎన్నికలు నిర్వహిస్తోంది. దీంతో ఆయా రైతులు, కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లాలో ఉన్న సంఘాలపై అధికారుల వివరా

జిల్లాలో మండలాల వారీగా ఎన్ని ప్రాజెక్టు, పంట, పంపిణీ కాలువలకు ఎన్ని కమిటీలు ఉన్నాయి, వాటి కింద ఆయకట్టు విస్తీర్ణం ఎంతనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం కేబినెట్‌లో ఆమోదం తెలపడంతో పాత ఓటర్ల జాబితాలో రైతులంతా ఉన్నారా ఎవరైనా మరణించారా, భూములు అమ్మేసుకున్నారా తదితర అంశాలను సేకరిస్తున్నారు. భూములు లేనివారిని తొలగించాలని, కొత్తగా ఎవరైనా భూములు కొనుగోలు చేస్తే వారిని ఓటర్ల జాబితాలో చేర్చేవిధంగా గ్రామస్థాయిలో వీఆర్వోలు జాబితా తయారీలో కీలకంగా వ్యవహిస్తున్నారు. జిల్లాలో 56 సంఘాలు, 9 డిస్ట్రిబ్యూటరీ, ఒక ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలకు వీలుగా పూర్తిస్థాయి ప్రణాళికను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సిద్ధం చేస్తున్నారు.

**నీటిసంఘాల ఎన్నికలు నిర్వహించడం సంతోషకరం**

నీటిసంఘాల ఎన్నికలు కీలకమైనవి. నీటి సంఘాల చైర్మన్లు ఉండడంతో వారికి బాధ్యత ఉంటుంది. అధికారులపై ఒత్తిడి తెచ్చి సాగునీటిని రైతులకు పుష్కలంగా అందించడంతోపాటు ఆయా సంఘాల పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరిస్తారు. కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలపడం సంతోషకరం.

- అక్కిశెట్టి వీరవెంకట సత్యనారాయణ, నీటి సంఘం మాజీ చైర్మన్, ఇరుసుమండ



ఎస్.యానాం బీచ్‌లో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

## పర్యాటక కేంద్రంగా ఎస్.యానాం

- సంక్రాంతి పండుగ నాటికి సిద్ధం చేస్తాం: ఎమ్మెల్యే ఆనందరావు
- బీచ్‌లో పటిష్ట భద్రత ఏర్పాటు: జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

ఉప్పలగుప్తం, సెప్టెంబరు 27: ఎస్.యానాం బీచ్‌ను అభివృద్ధి చేసి వచ్చే సంక్రాంతికి పర్యాటక కేంద్రంగా సిద్ధం చేస్తామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎస్.యానాం బీచ్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌తో కలిసి రూ.2 కోట్లతో బీచ్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం సర్పంచ్ జోగి రాజేశ్వరీరాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బీచ్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యాటకులకోసం బీచ్‌లో పటిష్టమైన భద్రత కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ బీచ్ అభివృద్ధి అనంతరం ప్రతి ఆదివారం బీచ్‌లో ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దేశ పర్యాటక జాబితాలో ఎస్.యానాం బీచ్‌ను చేర్చేలా పర్యాటకశాఖామంత్రిని కోరతామన్నారు. రెస్టారెంట్ నుంచి కళావేదిక వరకు పర్యాటకుల కోసం పార్క్ ఏర్పాటుపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెట్టా అప్పారావు, టీడీపీ ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల అధ్యక్షులు అరిగెల నానాజీ, దెందుకూరి సత్తిబాబురాజు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, కూటమి నాయకులు పలచోళ్ళ పద్మనాభం, దంగేటి చిట్టిబాబు, చిక్కం సూర్యమోహన్, పలచోళ్ళ బుజ్జి, ఆర్డీవో కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ వీఎస్ దివాకర్, ఎంపీడీవో మూర్తి, పీఆర్ ఈఈ మహ్మద్ అలీముల్లా, డీఈఈ రాజ్‌కుమార్, ఏఈ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 18న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

అమలాపురం టౌన్, సెప్టెంబరు 27: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్టు సెట్రాజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కేఎస్వీ కాశీవిశ్వేశ్వరరావు తెలిపారు. యువజన సర్వీసులశాఖ(సెట్రాజ్) కాకినాడ ఆధ్వర్యంలో అక్టోబరు 18న జిల్లాస్థాయిలో యువజనోత్సవాలు అమలాపురంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో యువత తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వీలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అమలాపురం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవన్‌లో జరిగే ఈ పోటీల్లో ప్రధానంగా 15 నుంచి 29 ఏళ్ల వయసు గల యువతీ యువకులు సైన్స్ అండ్ టెక్నాలజీలో గ్రూపు, వ్యక్తిగత విభాగాల్లో నిర్వహిస్తారు. ఇక సాంస్కృతిక విభాగంలో జానపద గేయాలు సోలో, గ్రూపు విభాగాల్లోను, జానపద నృత్యం సోలో, గ్రూపు విభాగంలోను, కథలు రాయడం, కవిత్వం, పెయింటింగ్, హస్తకళల నైపుణ్యం తదితర అంశాల్లో పోటీలను నిర్వహిస్తారు. వయసు ధ్రువీకరణ కోసం ధ్రువపత్రం తీసుకురావాలన్నారు. కళాకారులు తమ సొంత వాయిద్య పరికరాలతో హాజరు కావాలి. ఎవరి మేకప్ ఏర్పాట్లువారే చేసుకోవాలి. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికచేసి ఉచిత ప్రయాణ చార్జీలు, భోజన సదుపాయాలు కల్పిస్తారు. ఆసక్తిగల యువత ముందుగా తమ పేర్లను నమోదు చేయించుకోవడానికి సెల్ 8919135344ను సంప్రదించాలన్నారు.

## తిరుమల తరహాలో వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు

- వచ్చే నెల 21 నుంచి 29 వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహణ
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, సెప్టెంబరు27: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. బ్రహ్మోత్సవాలపై డిప్యూటీ కమిషనరు చక్రధరరావు అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే 21 నుంచి 29 వరకు తిరుమల తరహాలో తొమ్మిదిరోజులపాటు జరిగే బ్రహోత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు. చేపడుతున్న ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. భక్తుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించామని డార్మిటరీలు, టాయిలెట్లు, పార్కింగ్ లైటింగ్, పుష్కరిణి, అన్నదాన షెడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్టు తెలిపారు. బొబ్బర్లంక నుంచి వాడపల్లి వరకు రూ.35 కోట్లతో ఏటిగట్టు పటిష్టం చేసేందుకు కృషిచేస్తున్నామని, దీనివల్ల వాడపల్లి చేరుకునే పాదయాత్రదారులకు సులభతరం కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద స్కీమ్, టీటీడీ నిధులు, సమకూర్చుకోవడం ద్వారా విశేష కృషి చేస్తున్నామని.. ఇటు దాతల సహకారంతో 500 వసతిగృహాల నిర్మాణానికి అంకుర్పారణ నిర్వహించడం జరుగుతోందన్నారు. రావులపాలెం, వాడపల్లి, బొబ్బర్లంక వద్ద మూడు స్వాగత ద్వారాలు నిర్మించేందుకు దాతల సహకారం కోరగా సీఎంఆర్ సంస్థ రూ.50 లక్షలతో బొబ్బర్లంక వద్ద స్వాగత ద్వారం ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఐడీబీఐ ఆధ్వర్యంలో మొబైల్ టాయిలెట్లు, యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకులు 4 ఉచిత బస్సులు అందించేందుకు అంగీకారం తెలపడం జరిగిందన్నారు. రావులపాలెం నుంచి బొబ్బర్లంక వరకు అడుగడుగునా మొబైల్ టాయిలెట్లు పాదయాత్ర భక్తులకోసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ముదునూరి వెంకట్రాజు, కరుటూరి నరసింహరావు, కాయల జగన్నాథం, అధికార పార్టీ నాయకులు ఎం.రామం, యేపుగంటి వెంకటేష్, బండారు వీరబాబు, అల్లు వెంకటరమణ, బండారు బాబి పాల్గొన్నారు. అనంతరం దేవదాయశాఖ ఇంజనీర్ల బృందంతో మాస్టర్ ప్లాన్, అభివృద్ధి పనులపై సమీక్షించారు. రూ.45 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి వివిధ అభివృద్ధి పనులు పరిశీలించారు.



## అనధికార ట్రాన్స్‌ఫార్మర్ల నిలిపివేతను అడ్డుకున్న ఆక్వా రైతులు

అంతర్వేది, సెప్టెంబరు 27: సఖినేటిపల్లి మండలం అంతర్వేది తీర ప్రాంతంలో ఎన్జీటీ ఆదేశాల మేరకు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్న ఆక్వా చెరువులకు సంబంధించిన అనధికార విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను నిలిపివేసుకుందుకు పోలీసులు, విద్యుత్ అధికారులు శుక్రవారం తీర ప్రాంతానికి చేరుకున్నారు. అయితే స్థానిక ఆక్వారైతులు, మహిళలు ఆక్వారంగమే మాకు జీవనాధారం అంటూ విద్యుత్ అధికారులు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మహిళలందరూ ఒక్కసారిగా అధికారులపై ధ్వజమెత్తడంతో వారు వెనుదిరిగారు. ఇప్పటికే కొంతమంది స్టేఆర్డరు తెచ్చుకుని ఆక్వారైతులను ఆదుకోవాలంటూ సానుకూలంగా మంతనాలు సాగిస్తున్నారు. మరోపక్క బీడు భూములు ఆక్వా సేద్యానికి తప్ప మరే ఇతర పంటలకు ఉపయోగపడతాయని అధికారులను రైతులు నిలదీశారు. అటు మత్స్యకారులు, ఇటు ఆక్వా రైతులకు జీవానాధారంగా ఉన్న ఆక్వారంగానికి వెసులుబాటు కల్పించాలంటూ అధికారులను కోరారు.

← విద్యుత్ అధికారులతో వాగ్వివాదం చేస్తున్న ఆక్వా రైతులు



వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి విశ్వరూప్‌తోపాటు జిల్లా నేతలు

## వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా విశ్వరూప్

అమలాపురం, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి పినిపే విశ్వరూప్‌ను ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో విశ్వరూప్ ఓటమి చెందారు. అప్పటి నుంచి పార్టీలోనే ఉంటున్నా చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దీనికితోడు విశ్వరూప్ పార్టీ మారే అవకాశాలు ఉన్నాయని జనసేనలోకి వెళతారని ఊహాగానాలు సోషల్ మీడియాలో వ్యక్తమయ్యాయి. అయితే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అప్రమత్తమై విశ్వరూప్‌ను కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇప్పటివరకు ఆ పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ కొనసాగారు. విశ్వరూప్ శుక్రవారం తాడేపల్లిలో కోనసీమ జిల్లా నాయకులతో వెళ్లి జగన్‌ను కలిశారు. పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్‌కు విశ్వరూప్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని విశ్వరూప్ అన్నారు. విశ్వరూప్‌ను జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల అమలాపురం నియోజకవర్గంలోని వైసీపీ నేతలతోపాటు జిల్లా స్థాయిలో ఉన్న నాయకులు, ఆ పార్టీ కేడర్ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



రామేశ్వరం హైస్కూలులో ఆకస్మిక తనిఖీ చేస్తున్న జిల్లా విద్యా శాఖాధికారి ఎం.కమల కుమారి

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

**డీఈవో ఎం.కమలకుమారి.. రామేశ్వరం హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీ**

అంతర్వేది, సెప్టెంబరు 27: సఖినేటిపల్లి మండలంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామేశ్వరం హైస్కూలు, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఉపాధ్యాయుల సూచనలను అనుసరించి ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. హైస్కూలు, ఇంటర్ విద్యార్థులతో రానున్న పరీక్షలపై ముఖాముఖి నిర్వహించారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మొదటిసెల్ఫ్ అసెస్‌మెంట్ మోడల్ పేపర్ ఎగ్జామ్ ప్రశ్నాపత్రాలను ఆమె పరిశీలించారు. పాఠశాల హెచ్‌ఎం ఎంజీకే శ్రీనివాస్ బోధనా సిబ్బందికి పలు సూచనలు అందించారు. విద్యార్థుల నోట్స్‌లను ఎంఈవో పరిశీలించి అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీచేశారు. మెనూ ప్రకారం వంటలుచేయాలని, పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ జిల్లా అధికారి బి.సుబ్రహ్మణ్యం, ఎంఈవో-1 డి.కిశోర్‌కుమార్, ఎంఈవో-1 ఎం.వెంకటేశ్వరరావు, ఎం.జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాశర్లపూడిలో బైపాస్ నిర్మాణంలోని అభ్యంతరాలను తెలుసుకుంటున్న కలెక్టర్

## అభివృద్ధి పనులకు ప్రజల సహకారం అవసరం

**జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్.. జాతీయ రహదారి విస్తరణ పనుల పరిశీలన**

మామిడికుదురు, సెప్టెంబరు 27: జాతీయ రహదారి- 216 విస్తరణలో భాగంగా అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అభ్యంతరాలను సామరస్యంగా శాంతియుత వాతావరణంలో పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ పాశర్లపూడిలోని జాతీయ రహదారి విస్తరణ పనులను అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బహుముఖ ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక ప్రజానీకం మద్దతు ఇచ్చి సహకారం అందించాలన్నారు. సమస్యలు ఉన్నట్టయితే అధికారులు దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకునే దిశగా ప్రజలు పయనించాలన్నారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జాతీయ రహదారుల అధికారులు శ్రీనివాసరావు, ఏఈ వెంకటరమణ, తహశీల్దార్ బి.మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్‌కు చెక్కును అందజేస్తున్న విద్యార్థినులు

## విజయవాడ వరద బాధితులకు హైస్కూల్ విద్యార్థుల సాయం

అమలాపురం రూరల్, సెప్టెంబరు27: పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.25,999 నగదును సేకరించి శుక్రవారం కలెక్టరేట్‌లో సీఎం సహాయనిధికి విరాళం చెక్కును కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కడలి శ్రీనివాసరావు, ఉపవిద్యాశాఖ అధికారి గుబ్బల సూర్యప్రకాశం, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి శివప్రసాద్, పలువురు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషిని కలెక్టర్ అభినందించారు.




## బెస్ట్ 4స్టార్ హోటల్... కాకినాడ గ్రాండ్ జీఆర్టీ

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని విజయవాడలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పలు కేటగిరీల్లో అవార్డులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రదానం చేశారు. బెస్ట్ 4 స్టార్ హోటల్స్ విభాగంలో కాకినాడ గ్రాండ్, జీఆర్టీ హోటల్‌కు ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకారం


లక్ష్మణరావుకు అభినందనలు తెలుపుతున్న జడ్పీ ఉద్యోగులు

### జడ్పీ సీఈవోగా లక్ష్మణరావు

కాకినాడ సిటీ, సెప్టెంబరు 27: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సీఈవోగా వీవీవీఎస్ లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జడ్పీ కార్యాలయంలోని తన చాంబర్‌లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఇన్‌చార్జి సీఈవో పి.నారాయణమూర్తి బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలో విజయనగరం జిల్లా గరివిడి క్లస్టర్‌లో ఏపీడీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీలోని వివిధ విభాగాల అధిపతులు, ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. జడ్పీ ఉద్యోగులు సీఈవోను కలిసి అభినందనలు తెలిపారు. ఆయన కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.


రమేష్‌బాబుకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

### దేవదాయ శాఖ కాకినాడ జోన్ ఉప కమిషనర్‌గా రమేష్‌బాబు

పోర్టు సిటీ (కాకినాడ), సెప్టెంబరు 27: దేవదాయ, ధర్మదాయ శాఖ కాకినాడ జోన్ ఉప కమిషనర్‌గా డీఎల్‌వీ రమేష్‌బాబు కాకినాడ రామారావుపేటలోని ధార్మిక భవన్‌లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీసీగా పనిచేసిన ఎం.విజయరాజును కర్నూలు జిల్లా ఉరవకొండ నరసింహ స్వామి దేవాలయం ఈవోగా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి సూర్యనారాయణమూర్తి దేవస్థానం ఈవో రమేష్‌బాబును కాకినాడ జోన్ డీసీగా నియమించారు. గతంలో ఈయన రెండేళ్లు ఇన్‌చార్జి డీసీగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ మూడు జిల్లాల పరిధిలో 250 దేవాలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రముఖమైన విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం తమ పరిధిలో ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబును సహాయ కమిషనర్లు అల్లు భవాని, విజయలక్ష్మి, రామమోహనరావు, దేవదాయ శాఖ జిల్లా అధికారి కాళ్లకూరి నాగేశ్వరరావు, తనిఖీదారులు వడ్డి ఫణీంద్ర కుమార్, బాలాజీ, గుర్రం ప్రసాద్, డేగల సతీష్ అభినందించారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న అధికారులు, కడియం ఆవ ప్రాంతంలో రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతున్న అటవీ శాఖ అధికారులు

# చిరుత అడుగు జాడేదీ!

- అదిగో పులి... ఇదుగో తోక అంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం
- ఆందోళనలో ప్రజలు, అయోమయంలో అటవీ శాఖ అధికారులు

కడియం, సెప్టెంబరు 27: అదిగో పులి... ఇదిగో తోక అంటూ జరుగుతున్న ప్రచారంతో తూర్పు గోదావరి జిల్లా కడియం మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొద్దిరోజులుగా వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పులి విషయంలో ఇదే తంతు జరుగుతోంది. కడియం నర్సరీ ప్రాంతానికి పులి వచ్చిన నాటి నుంచి ప్రజలు భయాందోళనకు, దాని జాడ కానరాక అధికారులు అయోమయానికి గురవుతున్నారు. చిరుత పులి అక్కడ ఉంది.. ఇక్కడ ఉంది అంటూ సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలంతా గందరగోళానికి గురవుతున్నారు. మంగళవారం కడియపులంక దోసాలమ్మ కాలనీ సమీపంలోని ఓ నర్సరీలో చిరుతను చూసిన వారు అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పాదముద్రలు చూసి అవి పులివే అని నిర్ధారించారు. ఆ తర్వాత ఎవరూ పులిని చూసిన దాఖలాలు లేవు. ఏ సీసీ కెమెరాకూ చిక్కలేదు. అధికారులు పులి కదలికలను గుర్తిస్తున్నారు. శుక్రవారం చిరుత పులి జాడ కనిపించలేదు. ఈ నెల 26న కనిపించిన ప్రాంతంలో 20 కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి రాత్రంతా ఆ ప్రాంతాన్ని చిత్రీకరించాయి. శుక్రవారం కెమెరాలను అధికారులు పరిశీలించినా ఎక్కడా చిరుత జాడ కానరాలేదు. ఉదయం నుంచీ వర్షం కురవడంతో దాని పాదముద్రలు లేవు. దాంతో పుకార్లు షికార్లు చేస్తున్నారు. పులి వెళ్లిపోయిందని విస్తృత ప్రచారం చేస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల లాకుల సమీపంలో చిరుతను చూశామని కొందరు ఇచ్చిన సమాచారంతో డీఎఫ్‌వో ఎంవీ ప్రసాదరావు ఓ బృందాన్ని అక్కడకు పంపించారు. అయితే ఎటువంటి ఆన వాళ్లు లేవు. కడియం ఆవ ప్రాంతంలో చిరుతను చూశామని ఇంకొందరు చెప్పడంతో మరో బృందం అక్కడికి వెళ్లింది. పరిశీలించగా ఎటువంటి జాడ కనిపించలేదు. గురువారం రాత్రి దుళ్లలో ఉందని కొందరు, ఏడిదలో ఉందని మరికొందరు సమాచారం ఇవ్వడంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎవరు ఎటువంటి సమాచారం ఇచ్చినా అధికారులు అక్కడకు వెళ్తున్నారు. చిరుత సమాచారం విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. ఎక్కడ పాదముద్రలు కనిపించినా ఆ ఫొటోలు, వీడియోలు తీసి తమకు సమాచారమిస్తే అవి పులివో కాదో నిర్ధారణ చేస్తామని అధికారులు చెప్తున్నారు.




చొప్పెల్ల లాకులు

### భయం గుప్పిట్లో లంక గ్రామాలు

ఆలమూరు, సెప్టెంబరు 27: ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో గోదావరికి వరదలు వస్తాయని, అవి లంక గ్రామాలను ముంచెత్తుతాయని ప్రజలు ఆందోళన చెందుతారు. అయితే వారిని ఈసారి కొత్త భయం పట్టుకుంది. అదే చిరుత పులి. దివాన్‌చెరువు రిజర్వ్ ఫారెస్టు నుంచి ఓ చిరుత ఆలమూరు మండలాన్ని ఆనుకుని వున్న కడియం మండలం కడియపులంక, బుర్రిలంక, వీరవరం ప్రాంతాల్లో సంచరిస్తోందన్న సమాచారంతో ఇక్కడి లంక గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. కడియపులంక, వీరవరం, పొట్టిలంకలతో సమానంగా ఆలమూరు మండలంలోని మడికి, ఇతర గ్రామాల్లో నర్సరీలు అధికంగా ఉన్నాయి. దీంతో చిరుత అక్కడి నుంచి ఈ ప్రాంతాలకు వెళ్లొచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. లంక గ్రామాల్లో నర్సరీలు, తోటలు అధికంగా ఉండడంతో పులి ఈ ప్రాంతానికి రావొచ్చని భావిస్తున్నారు. దీంతో లంకవాసులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మండలంలోని లంక గ్రామాల్లో రెండు రోజులుగా పులి మీదే జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు ఆకతాయులు పులి మన ఊరు వచ్చేసిందంటూ భయపెడుతున్నారు. ఇటువంటి పుకార్లను నమ్మవద్దని అధికారులు హెచ్చరిస్తూ రాత్రివేళ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సూర్యనారాయణ

### న్యూక్లియర్ సైన్స్‌తోనే సమాజ అభివృద్ధి

ఏలేశ్వరం, సెప్టెంబరు 27: కాకినాడ జిల్లా ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక, రసాయన, గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. విశాఖపట్నం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్తలు ఎంవీ సూర్యనారాయణ, గౌరీశంకర్, ఎస్‌డీవీవీ జగన్నాథరావు, కె.రాఘవేంద్రరావు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన శాస్త్రవేత్త సూర్యనారాయణ మాట్లాడు తూ న్యూక్లియర్ సైన్స్‌తోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాధులు నివారించడంలోను, మానవుని జీవిత కాలాన్ని పెంచడంలోను న్యూక్లియర్ సైన్స్ ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. ప్రస్తుత టెక్నాలజీ మానవ విలువల్లో ప్రత్యేక పాత్ర పోషిస్తోందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ సునీత, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జి ప్రగడ ప్రయాగ మూర్తి మాట్లాడుతూ విశాఖపట్నం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్తలు తమ విద్యార్థులకు న్యూక్లియర్ సైన్స్ ఆన్‌లైన్ రీసెర్చ్, ఆఫ్‌లైన్ రీసెర్చ్ అంశాలను చక్కగా వివరించారన్నారు. సదస్సులో సురేష్, రామారావు, మదీనా, వీరభద్రరావు, బంగార్రాజు, పుష్ప, సతీష్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కోట సత్తెమ్మ అమ్మవారి హుండీల ఆదాయం రూ.20 లక్షలు

నిడదవోలు, సెప్టెంబరు 27: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేంచేసియున్న కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో హుండీలను దేవదాయ శాఖ తనిఖీదారు ఎ.స్రుజన్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తెరిచి లెక్కించారు. జూన్ 6 నుంచి సెప్టెంబరు 27 వరకు వరకు 92 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.19,64,972, అన్నదాన ట్రస్టు హుండీ ద్వారా రూ.1,20,664... మొత్తం రూ.20,85,636 ఆదాయం లభించినట్టు సహాయ కమిషనరు, కార్యనిర్వహణాధికారి వి.హ రిసూర్యప్రకాష్ తెలిపారు. 10 గ్రాముల బంగారం, 205 గ్రాముల వెండి కూడా లభించిందన్నారు. లెక్కింపులో ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు, చైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ఆలయ సిబ్బంది, సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.


అవగాహన ఒప్పంద పత్రాలతో సీటీఆర్ఐ డైరెక్టర్ శేషుమాధవ్

### పొగాకు, ఇతర పంటలపై పరిశోధనకు ఒప్పందం

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 27: కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ (సీటీఆర్ఐ) రాజమహేంద్రవరంలో పొగాకుతో పాటు పసుపు, మిరప, అశ్వగంధ, ఆముదం పంటలపై సంయుక్త పరిశోధనలు చేసేందుకు అవగాహన ఒప్పంద సంతకాలు చేసినట్టు డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్ తెలిపారు. శుక్రవారం సీటీఆర్ఐలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మార్కెటింగ్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ (ఏపీసీఎన్ఎఫ్), జాతీయ వాణిజ్య పంట పరిశోధన సంస్థ (ఎన్ఐఆర్‌సీఏ)గా రూపాంతరం చెందిన సీటీఆర్ఐతో అవగాన ఒప్పందం చేసుకుందని చెప్పారు. పొగాకుతో పాటు ఇతర పంటలపై పరిశోధనలు చేస్తాయని, భవిష్యత్తులో నాణ్యమైన ఉత్పత్తుల లభ్యతతో పాటు మార్కెటింగ్ సౌకర్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు జిల్లా మేనేజరు బి.తాతారావు, అడిషనల్ డీపీఎం షేక్ వలి, భవి ఎన్‌జీవో సంస్థ అధికారి నరసింహరావు, కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ వీఎస్‌జీఆర్ నాయుడు, సీటీఆర్ఐ విభాగాధిపతులు, ఐటీఎంయూ నోడల్ ఆఫీసర్ హెచ్.రవిశంకర్, రైతులు పాల్గొన్నారు.

### ఏజెన్సీలో పర్యాటకానికి అనుమతిలేదు

#### ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టరు

రంపచోడవరం, సెప్టెంబరు 27: ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలలో శని, ఆదివారాల్లో పర్యాటకులకు అనుమతిలేదని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టరు కల్పశ్రీ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలో కొండవాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కొండవాగులు దాటే ప్రయత్నాలు చేయొద్దని ప్రజలకు సూచించారు.

### గుర్రం జాషువా 'కవికోకిల' పురస్కారానికి శిఖామణి ఎంపిక

#### నేడు విజయవాడలో ప్రదానం



యానాం, సెప్టెంబరు 27: యానానికి చెందిన సుప్రసిద్ధ కవి, 'కవిసంధ్య' సంపాదకుడు డాక్టర్ శిఖామణి గుర్రం జాషువా కవికోకిల పురస్కారానికి ఎంపికయ్యారు. గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిందని శిఖామణి తెలిపారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగే జాషువా జయంతి సభలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. దుగ్గనపల్లి ఎజ్రాశాస్త్రి, టి.వరప్రసాద్, పి.రమణయ్య కూడా కవికోకిల పురస్కారానికి ఎంపికయ్యారు. సభలో ప్రత్యేక అతిథులుగా ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన, ముఖ్య అతిథిగా పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పాల్గొంటారు.

### 29, 30, అక్టోబరు1 తేదీల్లో పది ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు

#### కడియం, గోదావరి స్టేషన్ల మధ్య సిగ్నలింగ్ పనుల కారణంగా...

సామర్లకోట, సెప్టెంబరు 27: సిగ్నలింగ్ వ్యవస్థలో లోపంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన రైల్వే ఉన్నతాధికారులు ఆధునీకరణ పనులు చేపట్టారు. విజయవాడ డివిజన్ పరిధిలో కడియం-రాజమహేంద్రవరం, గోదావరి స్టేషన్-కొవ్వూరు సెక్షన్ల మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించబోతున్నారు. ఇందులో భాగంగా నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 29, 30, అక్టోబరు 1 తేదీల్లో సామర్లకోట మీదుగా విశాఖ, విజయవాడ మధ్య రాకపోకలు సాగించే పది ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తే రైల్వే ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వులు సామర్లకోట రైల్వే ఉన్నతాధికారికి శుక్రవారం రాత్రి చేరుకున్నాయి.

- తిరుపతి-విశాఖ డబుల్ డెక్కర్ (22708)ను ఈ నెల 29న రద్దు చేశారు.
- విశాఖ-తిరుపతి డబుల్ డెక్కర్ (22707)ను ఈ నెల 30న రద్దు చేశారు.
- విజయవాడ-విశాఖ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12718), విశాఖ-విజయవాడ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ (12717) ఈ నెల 30న రద్దు చేశారు.
- విశాఖ-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17240)ను ఈ నెల 30, అక్టోబరు 1 తేదీల్లో రద్దు చేశారు.
- గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239)ను ఈ నెల 29, 30 తేదీల్లో రద్దు చేశారు.
- విశాఖ-గుంటూరు (22701), గుంటూరు-విశాఖ (22702) ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న రద్దు చేశారు.
- రాజమహేంద్రవరం-విశాఖ (07466), విశాఖ-రాజమహేంద్రవరం (07467) మెమూ ప్యాసింజర్లను ఈ నెల 30న రద్దు చేశారు.


మంత్రి మనోహర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన సుధీర్

### మంత్రి మనోహర్‌ని కలిసిన తోట సుధీర్

కలెక్టరేట్ (కాకినాడ), సెప్టెంబరు 27: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన తోట సుధీర్ శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ ఛైర్మన్‌గా తనకు నియమించినందుకు మనోహర్‌కు సుధీర్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రైతులకు ఉపయోగపడేలా పని చేయాలని మంత్రి సూచించినట్లు వెల్లడించారు. పేదలకు రేషన్ సరుకులు సకాలంలో అందేలా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తాదమని మంత్రి పేర్కొన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్‌గా త్వరలో ప్రమాణం చేస్తానని సుధీర్ చెప్పారు.



# బాధితులందరికీ న్యాయం చేస్తాం

- జీరో నుంచి రూ.500 కోట్ల మేర స్థిరాస్తుల గుర్తింపు
- సీజ్ చేసిన ఆస్తుల విక్రయానికి ప్రభుత్వ అనుమతి కోసం నిరీక్షణ
- జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి త్రినాథరావు
- సభ్యులుగా పాత డైరెక్టర్లు ఇద్దరి ఎంపిక

సర్పవరం జంక్షన్, సెప్టెంబరు 27: కోట్లాది రూపాయలు డిపాజిట్లు వసూలు చేసి మోసానికి పాల్పడిన నిందితులు, రుణగ్రస్తుల నుంచి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా డబ్బులు వసూలు చేసి బాధితులందరికీ న్యాయం జరిగేలా విశేష కృషి చేస్తున్నామని జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి త్రినాథరావు తెలిపారు. ది జయలక్ష్మి ఎంఏఎం కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ 3వ మహాజన సమావేశాన్ని శుక్రవారం కాకినాడ దంటు కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ పాత కార్యవర్గం ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు సుమారు రూ.582కోట్లు మోసానికి పాల్పడ్డారన్నారు. కొత్తగా ఏర్పాటైన పాలకవర్గం 2022 అక్టోబరు 3న బాధ్యతలు చేపట్టిందన్నారు. జీరో స్థాయి నుంచి లోన్లు, డిపాజిట్లకు చెందిన వాటి వివరాలు ఏమీ లేకపోయినా అహర్నిశలూ కృషి చేసి రికార్డులు, ఫైల్స్ తయారు చేసి, డిస్ప్యూట్ సెటిల్‌మెంట్ కమిటీ, అడ్వకేట్ నియామకం, సీఐడీ అధికారులు, పోలీసులు, ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్లడం, నిందితులపై సివిల్ కేసులు దాఖలు చేశామన్నారు. రుణాల వసూళ్లకు ప్రత్యేక చర్యలు, 84 మంది నిందితుల స్థిరాస్తులను సీఐడీ సీజ్ చేయించిందని, వాటి విలువ సుమారు రూ.300 కోట్లు ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో సీజ్ చేసిన 110 ఆస్తుల విలువ సుమారు రూ.200 కోట్లు ఉంటుందన్నారు. సీఐడీ 495 మందిపై ట్రిబ్యునల్ కేసు వేయగా ఇందులో 190 మందిపై రూ.497 కోట్ల రికవరీ కోసం సివిల్ కేసులు దాఖలు చేస్తున్నామన్నారు. జీరో స్థాయి నుంచి కాకినాడలో ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసి రూ.4.43,51,898 కోట్లు రికవరీ చేశామన్నారు. వడ్డీల రూపంలో 43.32 లక్షలు వచ్చిందన్నారు. కోర్టు సీజ్‌లో రూ.6కోట్లు ఉందని, మొత్తంగా రూ.10 కోట్లు ఉందన్నారు. నిందితుల స్థిరాస్తులను చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా స్వాధీనం చేసుకుని, బాధితులందరికీ డిపాజిట్ సొమ్ము చెల్లిస్తామన్నారు. కొంత మంది పనిగట్టుకుని పాలకవర్గంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. డిపాజిటర్ల ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యంగా డైరెక్టర్లంతా సమష్టిగా పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, త్వరితగతిన సేల్ ఆర్డర్ వచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. సొసైటీ తరపున ప్రభుత్వం, కోర్టు, సీఐడీ, రుణగ్రహీతలపై జరిపే లావాదేవీలన్నిటినీ పాలకవర్గ సభ్యులకు అప్పగిస్తూ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇద్దరు డైరెక్టర్ల ఎన్నికలో కొంత గందరగోళం నెలకొంది. పాత డైరెక్టర్లు జోస్యుల స్వామిప్రసాద్ (అమలాపురం), షేక్ జానీ పాషా (కాకినాడ)లను సభ్యులుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో డైరెక్టర్లు సీహెచ్ సుబ్బారావు, పీవీ రమణమూర్తి, కె.గౌరీశంకరరావు, ఏవీఎస్ రవికుమార్, ఎ.శ్రీనివాస్, కె.సురేష్, ఎ.గవర్రాజుకుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుమారు 520 మంది సభ్యులు పాల్గొన్నారు.



దంటు కళా క్షేత్రంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న త్రినాథరావు

## రైతు బజార్‌ను తనిఖీ చేసిన కమిషనర్

రావులపాలెం, సెప్టెంబరు 27: రావులపాలెం రైతు బజార్‌ను మార్కెటింగ్‌శాఖ కమిషనరు విజయసునీత తనిఖీచేశారు. రైతు బజార్‌ను క్షుణ్ణంగా పరిశీలించి కూరగాయల దిగుమతుల గురించి అడిగితెలుసుకున్నారు. ఉల్లిపాయలు, టమాట, బియ్యం, కందిపప్పు, కూరగాయలు ధరలను రైతులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ డైరెక్టర్ పి.సుధాకర్, డిప్యూటీ డైరక్టర్ పి.లావణ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి కె.విశాలాక్షి, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఐ.రమేష్, రైతు బజార్ అధికారి జి.సుబ్బారావు పాల్గొన్నారు.

## విజయదుర్గాపీఠంలో రాట మంచి పూజలు

రాయవరం, సెప్టెంబరు 27: వెదురుపాక విజయ దుర్గా పీఠంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పందిరిరాట మంచి పూజలు శుక్రవారం నిర్వహించారు. విజయదుర్గ సేవా సమితి ప్రతినిధి సత్యవెంకట్ కామేశ్వరి ఆధ్వర్యంలో ఉదయం 10.17గంటలకు రాట మంచి పూజలు చేశారు. ఈసందర్భంగా వినాయక పూజ, వాస్తు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పీఠం వీఆర్‌వో వాడ్రేవు వేణుగోపాల్, సేవా సంస్థ ప్రతినిధులు గాది బాస్కరనారాయణ, బలిజేపల్లి రమ, పెదపాటి సత్య కనకదుర్గ, అర్చకులు శివవేద పండితులు చీమల కొండ వేర్ అవధాని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

కొత్తపేట, సెప్టెంబరు27: వాడపాలానికి చెందిన గ్రామజనసేన అధ్యక్షుడు బండారు నరసింహమూర్తి, సాధానాల శివాజీలు ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని అందించారు. విజయవాడ వరద బాధితుల సాయం కోసం విరాళాన్ని అందించామనారు. పచ్చిపులుసు గుప్త, బండారు పెదనాగన్న పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ తోట

మండపేట, సెప్టెంబరు 27: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తాడేపల్లిలో కలిశారు. జిల్లా నాయకులతో కలిసి మండపేట నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని జగన్‌కు తోట వివరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తోటకు జగన్ సూచించారు.

## లడ్డూలో నెయ్యి కల్తీని నిరసిస్తూ పాదయాత్ర

మామిడికుదురు, సెప్టెంబరు 27: తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూలో నెయ్యి కల్తీ విషయాన్ని నిరసిస్తూ హిందూ భక్త బృందం మొగలికుదురు నుంచి అప్పనపల్లి వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పోతు కాశీ, సూదా మోహన్, పెచ్చెట్టి అర్జున్, సుంకర నాగభూషణం, సలాది దొర బాబు, తాటికాయల బాబులు, గుబ్బల నాగేంద్ర, యాండ్ర సత్యనారాయణ, కట్టా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం కీలకం

ముమ్మిడివరం, సెప్టెంబరు 27: ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం (టూరిజం) కీలకపాత్ర పోషిస్తుందని మలికిపురం ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్వీఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు పి.సూర్యనారాయణరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ కె.చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రస్తుతం రోజురోజుకు పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.తులసీలక్ష్మి, చరిత్ర అధ్యాపకుడు సీహెచ్ పాల్సన్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెయ్యి కల్తీపై ఎమ్మెల్సీ తోట సమాధానం చెప్పాలి

మండపేట, సెప్టెంబరు 27: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో మండపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కూటమి నేతలు, వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పోటాపోటీగా పూజలు చేసేందుకు సిద్ధ పడ్డారు. ఆలయంలో ఎమ్మెల్సీ తోట పూజలు చేయడాన్ని అడ్డుకుంటామని కూటమి నేతలు గురువారం ప్రకటించటంతో మండపేటలో ఉత్కంఠ నెలకొంది. అయితే ఎమ్మెల్సీ తోట ఆలయంలో పూజ చేయడాన్ని అడ్డుకోబోమని శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ ప్రకటించారు. దీంతో పట్టణ ప్రజలు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నాయి. అయితే లడ్డూ తయారీలో జరిగిన కల్తీ నెయ్యి వినియోగంపై ఎమ్మెల్సీ తోట సమాధానం చెప్పాలని టీడీపీ నేతలు కోరారు.

## టీడీపీ కార్యకర్త శ్రీనివాస్ మృతి పాడె మోసిన మంత్రి సుభాష్

అంబాజీపేట, సెప్టెంబరు 27: మంచి మిత్రుడు, తన విజయానికి కోసం కృషిచేసిన గుత్తుల శ్రీనివాస్ (ఎర్రశ్రీను)(42) మృతి తీరని లోటని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాచవరానికి చెందిన టీడీపీ కార్యకర్త శ్రీనివాస్ శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురై అమలాపురంలో మృతిచెందారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాస్ పాడెను మంత్రి మోశారు. శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, దొమ్మేటి రామారావు, వాసంశెట్టి చినబాబు, దొమ్మేటి సత్యమోహన్, అరిగెల సూరిబాబు, ఖైపాల తాతాజీ, మట్టపర్తి చంద్రశేఖర్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సొసైటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

అంతర్వేది, సెప్టెంబరు 27: నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ సొసైటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సొసైటీల అభివృద్ధి సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. సీపీఐ సీనియర్ నాయకులు చెల్లుబోయిన కేశవశెట్టి, గెడ్డం ప్రభాకరరావు, నల్లి బుజ్జిబాబు, దొండపాటి చిట్టిరాజు, మేడిచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## 4న ఉచిత ఇసుకపై నిరసనలు

అమలాపురం టౌన్, సెప్టెంబరు 27: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఆండ్ర మాల్యాద్రి ఆరోపించారు. ఉచిత ఇసుక హామీ నెరవేర్చలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. అమలాపురం గొల్లగూడెంలోని సీపీఎం కార్యాలయంలో నూకల బలరామ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబరు 4న ఉచిత ఇసుకను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేలా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామన్నారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, గుదే దుర్గాప్రసాద్, కె.కృష్ణవేణి, టి.నాగవరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించనప్పుడు 'కౌన్సిల్' ఎందుకు

### అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ప్రవీణ్‌కుమార్

ముమ్మిడివరం, సెప్టెంబరు 27: కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అధికారులు, సిబ్బంది బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. అటువంటప్పుడు కౌన్సిలర్లు సమావేశానికి వచ్చి సమస్యలపై మాట్లాడి ఏం ప్రయోజనమని పలువురు కౌన్సిలర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించడంలేదని, వీధి దీపాలు వెలగడం లేదని ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, కౌన్సిలర్ అడబాల సతీష్‌కుమార్‌లు సమావేశం దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డుకు తరలించే చెత్తను రోడ్డుపైనే వేస్తున్నారని, ఆ చెత్తను పందులు రోడ్డుపైకి లాగి చిందరవందర చేస్తున్నాయని, వీధి దీపాలు సక్రమంగా వెలగడంలేదని 7వ వార్డు కౌన్సిలర్ గంజా శ్రీనివాసరావు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చైర్మన్ ప్రవీణ్‌కుమార్ స్పందించి చెత్త తొలగింపు విషయంలో సమస్య ఉన్న 4వ వార్డు, ప్రధానంగా పట్టణంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరాజుకు సూచించారు. పారిశుధ్య పనులకు ఒక పర్మినెంట్ ఉద్యోగి, 27మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, మరో 14మంది పారిశుధ్య పనులకు ఆరు నెలల కాలానికి తీసుకునేందుకు తీర్మానం ప్రవేశపెట్టగా గతంలో పది మందిని మాత్రమే తీసుకున్నాం కదా, ఇప్పుడు 14మంది ఎందుకు పెంచాల్సి వచ్చిందని ఫ్లోర్ లీడర్ బాలకృష్ణ మేనేజర్ నూకరాజును ప్రశ్నించారు. ఎలక్ట్రికల్ పనులకు అదనపు సిబ్బందిని తీసుకుంటే జీతాల చెల్లింపు విషయంలో ఆడిట్ అభ్యంతరం ఉన్నందున శానిటేషన్ పనుల కింద తీసుకోవాల్సి వస్తుందని మేనేజర్ వివరించారు. సమావేశాల్లో చర్చకు తీసుకువచ్చిన సమస్యను ఆ తరువాత జరిగే కౌన్సిల్ సమావేశంలో కనీసం ఆ సమస్య పరిష్కారానికి ఏ మేరకు చర్యలు తీసుకున్నారో తెలియపరచడంలేదని కౌన్సిలర్ బొంతు సత్యశ్రీనివాస్ అన్నారు. సమావేశానికి ఇరిగేషన్, ఎలక్ట్రికల్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు హాజరు కాకపోవడం పట్ల చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేసి వారిపై చర్యలకు కలెక్టర్‌కు నివేదించాలన్నారు. కౌన్సిలర్లు కోటిుం జయలక్ష్మి, కాండ్రేగుల సత్యవతిలతో పాటు పలువురు ఆయా వార్డులోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో 20 తీర్మానాలు ప్రవేశపెట్టగా వాటిలో రెండు నుంచి ఆరు తీర్మానాలు వాయిదా వేశారు. హౌసింగ్ లేఅవుట్లలో పనుల నిమిత్తం ఐదు పనులకు రూ.4,92,620 నగర పంచాయతీ సాధారణ నిధుల నుంచి కేటాయింపుపై ఫ్లోర్ లీడర్ అభ్యంతరం వ్యక్తంచేసి ఎమ్మెల్యే చర్చించిన తరువాత నిధుల కేటాయింపు విషయంపై చర్యలు తీసుకుంటామని ఆ తీర్మానాన్ని వాయిదే వేశారు. నగర పంచాయతీ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన పలువురు ఉద్యోగులను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. సమావేశంలో వివిధ పనులకు సంబంధించి ఒకటో పద్దు నుంచి రూ.8,61,921 జమలుగాను రూ.18,63,956 ఖర్చుగాను, రెండో పద్దు కింద రూ.3,81,468 జమలుగాను రూ.19,93,406 ఖర్చులుగాను ప్రవేశపెట్టిన తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. వైస్‌చైర్మన్లు వేటుకూరి బోసురాజు, రెడ్డి హేమసుందరిలతో పాటు వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందివ్వాలి: జేసీ


వంట చేసే సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ నిషాంతి

అల్లవరం, సెప్టెంబరు 27: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గోడి గురుకుల కళాశాల, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారం ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి ఆదేశించారు. గోడి గురుకుల బాలుర కళాశాలను శుక్రవారం జేసీ తనిఖీ చేశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు పనిచేసేలా చూడాలని, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులపై నివేదిక ఇవ్వాలని జేసీ సూచించారు. విద్యార్థుల తరగతి గదులు, భోజనశాలను ఆమె పరిశీలించారు. గురుకుల కళాశాలలో ప్రైవేట్ వ్యక్తిని నియమించి విద్యుత్ సేవలు అందిచేలా చర్యలు తీసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజును అభినందించారు. దెందుకూరి కృషి వల్లే టాయిలెట్లు, బాత్రూమ్స్ పైపులైన్ల సిస్టమ్ బాగుపడిందని చైర్మన్ భరత్‌కుమార్ జేసీకి వివరించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో విద్య బోధించాలని, తరచూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. డీసీవో జి.వెంకట్రావు, తహసీల్దారు వీవీఎల్ నరసింహరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, ప్రిన్సిపాల్ నక్కా శ్రీనివాస్, తోట నరసింహరావు, డి.ప్రభాకర్, జంగా శ్రీనివాస్, ఆర్‌ఐ మేడిద దుర్గాశ్రీనివాస్, ఏపీఎం సయ్యద్‌లు ఉన్నారు.

## రూ.42కోట్లతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం: వేగుళ్ల


మండపేటలో రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, చైర్‌పర్సన్

మండపేట, సెప్టెంబరు 27: మండపేట పెద్ద కాల్వ వంతెన నుంచి ఆలమూరు రోడ్డులోని మున్సిపల్ ఆర్చి వరకు (3.4కిలోమీటర్లు) రూ.22కోట్లతో సీసీ రోడ్డుగా నిర్మిస్తామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట కమ్మ సంఘం భవనం నుంచి ఏడిద - దుళ్ల మధ్య 1.4కిలో మీటర్లు సీసీ రోడ్డుగా, 5కిలో మీటర్లు బీటీ రోడ్డుగా నిర్మిస్తామన్నారు. ఈమేరకు రూ.20కోట్లతో ప్రతిపాదనలను రహదారులు భవనాలు శాఖ ప్రభుత్వానికి పంపిందన్నారు. మండపేట నుంచి దుళ్ల వెళ్లే రోడ్డును ఇరువైపులు వెడల్పు చేస్తామన్నారు. శుక్రవారం మండపేట మెయిన్‌రోడ్డును మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కమిషనర్ రంగరావులతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ల పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ డీఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు మందపల్లి రవికుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీల పనితీరు ఆశాజనకంగా లేదు



రాజోలు, సెప్టెంబరు 27: రాజోలు నియోజకవర్గంలో ఉన్న సొసైటీల పనితీరు ఆశాజనకంగా లేదని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డీసీవో మురళీకృష్ణ అధ్యక్షతన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీఈవోలతో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాజోలు నియోజకవర్గంలో ఉన్న 26 సొసైటీలను అభివృద్ధి బాటలో పయనించేలా ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. సొసైటీల్లో 36మందిని అక్రమంగా నియమించుకుని ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.3లక్షలు వసూలు చేశారని, డీసీవో మురళీకృష్ణను ఎమ్మెల్యే నిలదీశారు. డీసీవో మురళీకృష్ణ మాట్లాడుతూ తనకు తెలియకుండా నియామకాలు జరిగాయని, విచారణ జరిపి సొసైటీ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దేవను సొసైటీ ఉద్యోగులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీపీవో ఎ.రాధాకృష్ణరావు, ఏజీఎం రమేష్, సీఈవోలు ఇన్‌చార్జి ఎంపీడీవో జి.భీమారావు, గుండుబోడుల పెద్దకాపు, పినిశెట్టి బుజ్జి, గాలిదేవర వెంకన్నబాబు, అరవ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా 'రామచంద్రపురం' అభివృద్ధి: సుభాష్


అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి

ద్రాక్షారామ, సెప్టెంబరు27: ప్రణాళికా బద్ధంగా రామచంద్రపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సుభాష్ అన్నారు. శుక్రవారం వెల్లలో పలుగ్రామాలకు చెందిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.94.50లక్షలతో వెల్ల నుంచి వెల్లసావరం మీదుగా కందులపాలెం వరకు బీటీ రోడ్డు, రూ.52.50లక్షలతో యనమదల నుంచి నరసాపురపుపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం, రూ.1.06కోట్లతో ద్రాక్షారామ నుంచి ఆదివారపుపేట మీదుగా వెల్ల వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. త్వరలోనే ఈపనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, సర్పంచ్‌లు కొత్తపల్లి అరుణ, వీరబోయిన సూరిబాబు, పెంకె కృష్ణవేణి, పంపన వీరవెంకటరమణ, ఎంపీటీసీ చిక్కాల స్వామికాపు, మంచందేవి, గుత్తుల అచ్యుతవేణి, నురుకుర్తి శ్రీరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ విత్తనాల వెంకర మణ, ఆర్‌అండ్‌బి ఈఈ, డీఈఈలు ఏసురాజు, భూషణ్‌ప్రసాద్ కూటమి నాయకులు ఆకుల నారాయణరావు, ఆకుల సతీష్, కొమ్మిరెడ్డి కోదండరాముడు, అన్యంబేబీలు, పాముల వీరభద్రరావు, మాజీ సర్పంచ్ వట్టికూటి ఏసుబాబు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



జాబ్‌మేళా ప్రారంభానికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ హరీష్

పి.గన్నవరం, సెప్టెంబరు 27: నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రైవేటు పరంగా ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ హరీష్‌మాధూర్ అన్నారు. పి.గన్నవరం గ్రేస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన మేగా జాబ్‌మేళాను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇక నుంచి నియోజవర్గంలోని ప్రతి మండలంలో జాబ్‌మేళా ఏర్పాటు చేస్తామన్నారు. మేళాకు హాజరైన 2కంపెనీల ప్రతినిధులతో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడారు. ఉద్యోగానికి ఎంపికైన 559మందికి ఎమ్మెల్యే నియామక ఉత్తర్వులను అందించారు. టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి వసంతలక్ష్మి, జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి పి.లోకమాన్, ఏడీఎస్‌డీవో ఓ.నా గబాబు, జిల్లా ప్లేస్మెంట్ అధికారులు కె.రాజేంద్రప్రసాద్, వైపీ రాజ్‌కుమార్, కళాశాల కరస్పాండెంట్ చరణ్, ప్రిన్సిపాల్ పీవీఆర్ నాయుడు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, ఎంపీటీసీ పులపర్తి చినవెంకటలక్ష్మి, శిరి గినీడి వెంకటేశ్వరావు, వాసంశెట్టి కుమార్, తోలేటి సత్తి బాబు, తాటికాయల శ్రీనివాసరావు, గుత్తుల రామకృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన పురంధరదాసుల సంకీర్తన సప్తాహం

ఆలమూరు, సెప్టెంబరు 27: ఆలమూరులో వారం రోజులుగా సాగుతున్న శ్రీపురంధరదాసుల సంకీర్తన సప్తాహం శుక్రవారంతో ముగిసింది. ఆలమూరు అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఉన్న అన్నప్రసాదసౌధము, బ్రహ్మజ్ఞానేశ్వరి పీఠంలో ఈనెల 20నుంచి పురంధరదాసు సంకీర్తనల సప్తాహం శుక్రవారం వరకు అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకులు పి.ముకుందేశ్వరస్వామి పర్యవేక్షణలో హరే శ్రీనివాసా భజన మండళ్ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించాఆరు. సంకీర్తన సప్తాహంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి హరే శ్రీనివాసా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పురంధరదాసులు గీతాలను ఆలపించారు.

## ఈ నిఘా నేత్రం దేని కోసం



రావులపాలెం, సెప్టెంబరు 27: ఏదైనా సంఘటనలు, చోరీలు జరిగినప్పుడు ఆధారాల సేకరణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి. రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో లోపలకు వచ్చే వ్యక్తుల కదలికలు రికార్డు అయ్యేలా సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. కాని విచిత్రం ఏమిటంటే ఈసీసీ కెమెరా స్వామి వివేకానందం చిత్రపటాన్ని చూస్తూ ఉండడం. అసలు సీసీ ఫుటేజీలు రికార్డు అవుతున్నాయా, ఈసీసీ కెమెరా పనిచేస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## పవన్‌కు యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు



అమలాపురంటౌన్, సెప్టెంబరు 27: న్యూఢిల్లీలో ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, భారతీయ జనతా కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్ యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ జాతీయ అవార్డును అందుకున్నారు. జాతీయస్థాయిలో రాజనీతికి పాఠశాల దేశవ్యాప్తంగా నిర్వహించినసర్వేలో రాష్ట్రం నుంచి పవన్‌కుమార్‌ను ఈఅవార్డుకు ఎంపికచేసింది. ఉత్తరప్రదేశ్ ఎంపీ చందన్‌చౌహాన్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీసు నీతూశర్మ, సంస్థ జాతీయ అధ్యక్షుడు అజయ్‌పాండా, కన్వీనర్ ధీరజ్‌శర్మల చేతులమీదుగా పవన్ అవార్డును అందుకున్నారు. మరోసారి జాతీయ అవార్డు అందుకున్న పవన్‌కుమార్‌ను శుక్రవారం పలువురు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

అమలాపురం రూరల్, సెప్టెంబరు 27: ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి వీరమల్లు హేమంత్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. అండర్-17 బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక కాకినాడలో నిర్వహించారు. అక్టోబరు 17, 18, 19 తేదీల్లో మార్టేరులో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో హేమంత్ ఉమ్మడి జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తాడని పీఈటీ వి.నరసింహారావు, హెచ్‌ఎం వి.శ్రీనివాసరావు తెలిపారు. హేమంత్‌ను ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ మంగతాయారు, సర్పంచ్ చొల్లంగి శివాళిని-అప్పాజీ తదితరులు అభినందించారు.

## మార్కెటింగ్ శాఖ కమిషనర్ సునీత పూజలు

ఆత్రేయపురం, సెప్టెంబరు27: వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనరు విజయ సునీత శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ ఈవో, ఉపకమిషనరు చక్రధరరావు స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆమె వెంట జాయింట్ డైరక్టర్ సుధాకర్, జిల్లా మార్కెటింగ్ అధికారి కె.విశాలాక్షి, ఉన్నతశ్రేణి కార్యదర్శి రమేష్, డీడీఎం లావణ్య ఉన్నారు.

## సినిమా గైడ్

### అమలాపురం

| | |
|---|---|
| వెంకటరమణ | దేవర-1 |
| శ్రీలలిత | దేవర-1 |
| శేఖర్ స్క్రీన్-1 | దేవర-1 |
| శేఖర్ స్క్రీన్-2 | ఆయ్ |
| రమా | ఆయ్ |
| గణపతి | కమిటీ కుర్రోళ్లు |
| వెంకటపద్మావతిస్క్రీన్-1 | దేవర-1 |
| వెంకటపద్మావతి స్క్రీన్-2 | గొర్రె పురాణం |

## పర్యాటకంతో బహుముఖ విజ్ఞానం

అమలాపురం టౌన్, సెప్టెంబరు 27: వివిధ ప్రాంతాల్లో పర్యటించడం ద్వారా బహుముఖ విజ్ఞానం లభిస్తుందని అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నూకల శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనసీమ జిల్లా పర్యాటక సంస్థ, ఏపీ టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాస్ అధ్యక్షతన పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. పర్యటనల ద్వారా పరిపూర్ణ వ్యక్తిత్వం, భౌగోళిక స్థితిగతులపై అవగాహన కలుగుతాయని తెలుగు అధ్యాపకుడు పెమ్మరాజు గోపాల్, డాక్టర్ కేటీ పద్మజలు పేర్కొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీలకు నల్లా ఉదయ్, సతీష్, ఎస్.శ్రీరామచంద్రమూర్తి, నల్లా హైమావతిలు న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్నారు. ఎస్.చందు, ఎం.రత్నకళ, కె.వెన్నెల, పి.వాత్సల్యఎం.లక్ష్మణ్‌లు వక్తృత్వంలోను, వి.హారికాసౌమ్య, సీహెచ్ షణ్ముక, కె.దేవకిపార్వతి, జి.సాయిఇషిత, సీహెచ్ తేజశ్రీ, ఎస్.సహస్రలు కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్లు, బహుమతులు అందుకున్నారు.

## హిందూయిజం గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

కె.గంగవరం, సెప్టెంబరు27: బీజేపీ హిందూయిజం గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి లేదని బీజేపీ మండల అధ్యక్షుడు అవసరాల రమణమూర్తి అన్నారు. జగన్ పాలనలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి రథం దహనం చేసిన వ్యక్తులను రక్షించి హిందువులకు అన్యాయం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. జగన్ సెక్యులరిజం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు. జగన్ బీజేపీకి, హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు.

## బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

అంబాజీపేట, సెప్టెంబరు 27: ప్రభుత్వం జీతాలు చెల్లించాలని ఏపీ సమగ్ర శిక్షా ఉద్యోగులు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద శుక్రవారం మధ్యాహ్న భోజనవిరామ సమయంలో జీతాలు ఇప్పించాలని సీఆర్‌ఎంటీ, ఎమ్మార్సీలు, సిబ్బంది, పార్ట్‌టైం టీచర్లు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రి జేఏవోగా కుమార్

యానాం, సెప్టెంబరు 27: పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా 21మంది సూపరింటెండెంట్లకు జేఏవోలుగా పదోన్నతి కల్పించారు. యానాం విద్యాశాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కుమార్‌కు జేఏవోగా పదోన్నతి కల్పించి యానాం ప్రభుత్వాసుపత్రి జూనియర్ అకౌంట్స్ అఫీసర్(జేఏవో)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ఏ మునిస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనేపథ్యంలో ఆయనను పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ

అమలాపురం రూరల్, సెప్టెంబరు 27: పంట కోత ప్రయోగాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమలాపురం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎంఏ షంషీ అధ్యక్షతన సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు పంటకోత ప్రయోగాలు, సీఎల్ఎస్-పీడీఎస్ఎస్ యాప్‌లపై శిక్షణ ఇచ్చారు. ఉప గణాంక అధికారి ప్రభుదాస్ పంటకోత ప్రయోగాలుచేసే విధానాలను వివరించారు. ఉద్యాన సహాయకులకు యాప్‌ను ఉపయోగించే విధానం, పంట దశ ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్‌చేయడం వంటి వివిధ అంశాలపై జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి మనోహర్ శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయాధికారులు కడలి ధర్మప్రసాద్, ఎస్‌వీవీ సత్యనారాయణ, వై.శోభ, కుమార్‌బాబు, హబ్ మేనేజర్ సునీత, విస్తరణాధికారులు డి.ప్రేమ్‌కుమార్, శివమోహన్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

అమలాపురంరూరల్,సెప్టెంబరు 27: కామనగరువు ఆదిత్య పాఠశాల విద్యార్థులు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎం.బాలమణికంఠసాయి (వాలీబాల్), ఆర్.డానీకుమార్ (షాట్‌పుట్), ఎ.తనీష్‌నాగకుమార్ (100 మీటర్ల పరుగు), కె.దిలీప్‌కుమార్, పి.నిఖిల్ (800మీటర్ల పరుగు), వి.మీనాక్షీవేదమల్లి (షటిల్ బ్యాడ్మింటన్), పి.బోనవర్ధిని (ఖోఖో) జిల్లాస్థాయి పోటీలకు ఎంపికకాగా విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ఎస్.శృతిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎస్‌చలపతిరావు, ప్రిన్సిపాల్ బి.రామ్‌ప్రసాద్ అభినందించారు.

## క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలి

పి.గన్నవరం, సెప్టెంబరు 27: గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం హైస్కూల్ ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయిస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలను ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడారు. వాలీ బాల్, కబడ్డీ, కోకో, చెస్, షటిల్, యోగా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈపోటీల్లో 350మంది పాల్గొనగా, త్వరలో కాకినాడలో జరిగే ఉమ్మడి జిల్లా క్రీడీ పోటీలకు 204మంది అర్హత సాధించారని నియోజకవర్గ కోఆర్డినేటర్ కెవి రమణ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, అంబాజీపేట జడ్పీటీసీ వరలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, ఎంఈవో కె.హెలీనా, హెచ్‌ఎం డి.ఎస్.వి.ప్రసాద్, ఎంపీటీసీలు ఆదిమూలం సూరయ్యకాపు, పల్లి మోసే, శిరిగినీడి వెంకటేశ్వరావు, జాలెం శ్రీనివాసరాజా, నాయకులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేస్తున్న మంచి ప్రభుత్వం

మామిడికుదురు, సెప్టెంబరు27: ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మాకనపాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొని ఇంటింటికీ కరపత్రాలు పంపిణీచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బోనం బాబు, చుట్టుగుళ్ల కిశోర్, నాయకులు పాల్గొన్నారు.

## మండపేట పశుశిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు


మండపేట, సెప్టెంబరు 27: మండపేట పశు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్‌గా ఆర్.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన విజయవాడ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. అలాగే పశుశిక్షణ కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్‌గా డాక్టర్ బి.గణపతిరావు బాధ్యతలు స్వీకరించారు. గణపతిరావు మన్యం జిల్లా గురుగుబిల్లిలో పశుసంవర్ధక శాఖలో ఏడీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్, డిప్యూటీ డైరెక్టర్‌ను సహచర ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ నాగమణి. వైద్యులు, శిక్షణ కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రావులపాలెం టౌన్ సీఐగా శేఖర్‌బాబు



రావులపాలెం, సెప్టెంబరు 27: రావులపాలెం టౌన్ సీఐగా ఎం.శేఖర్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రస్తుతం దేవరపల్లి ఇన్‌చార్జ్ సీఐగా పనిచేస్తున్నారు. అక్కడ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఆయన ఆత్రేయపురం, ఆలమూరు ఎస్ఐగా పనిచేశారు. సీఐకు సిబ్బంది స్వాగతం పలికారు.

## అమలాపురం సబ్‌రిజిస్ట్రార్‌గా శ్రీలక్ష్మి



అమలాపురం టౌన్, సెప్టెంబరు 27: అమలాపురం సబ్‌రిజిస్ట్రార్‌గా ఆర్.శ్రీలక్ష్మి శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ద్రాక్షారామలో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీలక్ష్మి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎం.రత్నకుమార్‌ను ఆత్రేయపురం బదిలీ చేశారు. శ్రీలక్ష్మిని కార్యాలయసిబ్బంది, డాక్యుమెంటు రైటర్లు అభినందించారు.

## లడ్డూ అపవిత్రతపై వీహెచ్‌పీ నిరసన ర్యాలీ

అల్లవరం, సెప్టెంబరు 27: తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతపై మొగళ్లమూరులో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలి జరిగింది. సర్పంచ్ రాయుడు విష్ణుత్రిమూర్తులు, వీహెచ్‌పీ మండల ధర్మరక్షక్ గూడాల పుల్లయ్యశెట్టి, కట్టా నారాయణమూర్తి, యాళ్ల సురేష్ బిందాస్, అల్లు యుగంధర్ లక్ష్మణ్, కాండ్రేగుల రమేష్ కట్టా బుజ్జి, మట్టపర్తి సత్య, కె.దీలిప్, బొంతు నాగేశ్వరరావు, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా గోదావరి ఇసుక అక్రమ వ్యాపారం

కాట్రేనికోన, సెప్టెంబరు27: పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో బూలవారి మొండి, రామాలయంపేట, గొల్లగరువు తదితర ప్రాంతాల్లో గోదావరి ఇసుక అక్రమ రవాణా ఎక్కువగా సాగుతోంది. రాత్రి వేళల్లో పడవల ద్వారా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడ నుంచి ట్రాక్టర్ల ద్వారా కొనుగోలుదారులకు అందజేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియకుండా ఈవ్యాపారం ఎలా జరుగుతోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి ఇసుక అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## రైతు నేస్తం ద్వారా రైతులకు రుణాలు

మామిడికుదురు, సెప్టెంబరు 27: రైతు నేస్తం పథకం ద్వారా రైతులకు అనేక రుణాలను పీఏసీఎస్ ద్వారా అందించినట్టు నగరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గుబ్బల మురళీసత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సొసైటీ మహాజన సభ కార్యాలయంలో జరిగింది. 629మందికి 4.60కోట్లు స్వల్పకాలిక రుణాలుగా, 92మందికి 2.03కోట్లు దీర్ఘకాలిక రుణాలుగా అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది రొక్కం జనార్ధనరెడ్డి, నయినాల శ్రీరామ్, అడబాల పెద్దిరాజు, రైతులు నయినాల సత్యనారాయణమూర్తి, భైరిశెట్టి సూర్యనారాయణ, నయినాల శ్రీరంగనాథం పాల్గొన్నారు.

## సీబీఐతో విచారణ చేయించాలని రాస్తారోకో

మామిడికుదురు, సెప్టెంబరు 27: తిరుమల లడ్డూ ప్రసాద వ్యవహారంపై సీబీఐతో విచారణ చేయించాలని డిమాండుచేస్తూ వైసీపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట 216జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి ఆరోపించారు. వినతిపత్రాన్నితహసీల్దార్ కార్యాలయంలో అందించారు. మాజీ సర్పంచ్ నీతిపూడి గణేష్‌బాబు, ఎంపీటీసీ నెల్లి దుర్గాప్రసాద్, నాయకుడు కటకంశెట్టి ఆదిత్య, తోరం భాస్కర్, జక్కంపూడి వాసు, కుసుమ శ్రీనుపాల్గొన్నారు.

## ఆలయంలో పంచ నదీ జలాలతో సంప్రోక్షణ

ముమ్మిడివరం, సెప్టెంబరు 27: శ్రీవారి ప్రసాద లడ్డూలో జరిగిన అపవిత్రతకు ప్రాయశ్చిత్తంగా శ్రీసీతాసమేత కల్యాణరామస్వామి ఆలయ ట్రస్టు, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సీహెచ్.గున్నేపల్లిలోని శ్రీసీతా సమేత కల్యాణరామస్వామి ఆలయంలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామికి క్షమార్పణ చెబుతూ పంచనదీ జలాలతో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, గోవింద నామాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ సబ్‌డివిజన్ కన్వీనర్ గొలకోటి సాయిబాబు, గ్రంధి నానాజీ, కొయ్యల దుర్గారావు, సలాది శ్రీరామచంద్రమూర్తి, గాలిదేవర బుల్లి, నంద్యాల నరసింహమూర్తి, మట్టా శివకుమార్ పాల్గొన్నారు.